ChimataMusic.com
Patha Patala Parnasala

# ఈ వేళలో నీవు.. ఏం చేస్తు ఉంటావో!

చిత్రం: గులాబీ (1995)

పాడినవారు: సునీత

సంగీతం: శశి ప్రీతం

గీత రచయిత: సిరివెన్నెల సీతారామశాస్త్రి

---

పల్లవి:

ఈ వేళలో నీవు.. ఏం చేస్తు ఉంటావో

అనుకుంటు ఉంటాను.. ప్రతి నిమిషము నేను

నా గుండె.. ఏనాడో చేజారి పోయింది

నీ నీడగా మారి.. నా వైపు రానంది

దూరాన ఉంటూనే.. ఏం మాయ చేసావో

ChimataMusic.com
Patha Patala Parnasala

ఈ వేళలో నీవు.. ఏం చేస్తు ఉంటావో

అనుకుంటు ఉంటాను.. ప్రతి నిమిషము నేను

చరణం 1:

నడిరేయిలో నీవు.. నిదరైన రానీవు

గడిచేదెలా కాలం.. గడిచేదెలా కాలం

పగలైన కాసేపు.. పని చేసుకోనీవు

నీ మీదనే ధ్యానము.. నీ మీదనే ధ్యానము

ఏ వైపు చూస్తున్నా.. నీ రూపె తోచింది

నువుకాక వేరేది కనిపించనంటోంది

ఈ ఇంద్రజాలాన్ని నీవేన చేసింది!

నీ పేరులో ఏదో.. ప్రియమైన కైపుంది
నీ మాట వింటూనే.. ఏం తోచనీకుంది
నీ మీద ఆశేదో.. నను నిలవనీకుంది

మతిపోయి నేనుంటే.. నువు నవ్వుకుంటావు

ఈ వేళలో నీవు.. ఏం చేస్తు ఉంటావో
అనుకుంటు ఉంటాను.. ప్రతి నిమిషమూ నేను

ఈ వేళలో నీవు.. ఏం చేస్తు ఉంటావో
హు హు హూ.. హు హు హూ

ChimataMusic.com
Patha Patala Parnasala